# తెలంగాణ కావాలి ఆదర్శం

- పిల్లలపై లైంగిక వేధింపులను నివారించాలి
- మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి
- నోబెల్ బహుమతి గ్రహీత సత్యార్థి పిలుపు



గురువారం అసెంబ్లీని సందర్శించి ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద స్పీకర్, మంత్రులతో గ్రూప్ ఫొటో దిగిన నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి



రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కైలాస్ సత్యార్థి

**ఆంధ్రభూమి బ్యూరో**

హైదరాబాద్, సెప్టెంబర్ 21: పిల్లలపై లైంగిక వేధింపులు లేకుండా, మానవ అక్రమ రవాణా జరగకుండా తీసుకునే చర్యల్లో తెలంగాణ ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారేలా చర్యలు తీసుకోవాలని నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి పిలుపునిచ్చారు. పిల్లలపై లైంగిక వేధింపులను నిరోధించాలని, మానవ అక్రమ రవాణా జరగకుండా చూడాలని కోరుతూ, ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా చేపట్టిన 'భారత్ యాత్ర'లో భాగంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో సత్యార్థి మాట్లాడుతూ, తమపై జరుగుతున్న అకృత్యాలను బహిర్గతం చేసేందుకు చిన్నపిల్లలు, మహిళలు నిశ్శబ్దాన్ని వీడి ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. మహిళలు, పిల్లలు తమపై జరిగే అకృత్యాలను బహిర్గతం చేయలేకపోతున్నారని, పరువు పోతుందన్న కారణంతో నిశ్శబ్దంగా ఉండిపోతున్నారని సత్యార్థి ఆవేదన వ్యక్తం చేశారు. విశ్శబ్దాన్ని వీడితేనే సమాజానికి మేలు జరుగుతుందని ఆయన సూచించారు. సమాజం ఇప్పుడిప్పుడే మారుతోందని, ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు.

కైలాస్ సత్యార్థి చేపట్టిన భారత్ యాత్రకు మద్దతుగా గురువారం మోజం జాహీ మార్కెట్ నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు విశ్వేశ్వర్‌రెడ్డి, కేశవరావు, వినోద్‌కుమార్, పద్మశ్రీ అవార్డు గ్రహీ సునీత కృష్ణన్, శాంతాసిన్హా, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

**మిషన్ కాకతీయ భేష్**

నీటి వనరులను, చెరువులు, కుంటలను పరిరక్షించేందుకు ఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకాన్ని కైల సత్యార్థి ప్రశంసించారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సత్యా గురువారం శాసనసభను సందర్శించారు. శాసనసభ ఆవరణ ఎనిమిది నిమిషాల నిడివి కలిగిన మిషన్ కాకతీయ డాక్యుమెం రీని తిలకించారు. మిషన్ కాకతీయ తరహాలో పథకాలు దేశ ప్తంగా చేపడితే జలసంరక్షణకు వీలవుతుందని పేర్కొన్నారు.

# అరబ్ షేక్‌లు భూతాలు!

## బాలికలను లైంగిక బానిసలుగా మార్చే గురువులు

- మతవిశ్వాసాల పేరిట మానవత్వంపైనే దాడి
- షేక్‌లు ఎప్పటికీ భర్తలు కాలేరు
- ఏజెంట్ల ప్రోత్సాహంతోనే అక్రమ రవాణా
- ఐరోపా గ్యాంగ్‌ల ఆటకట్టించాలి
- పిల్లలపై నేరాలకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులుండాలి
- ఆంధ్రజ్యోతితో నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి

హైదరాబాద్ సిటీ, హైదరాబాద్, అఫ్జల్‌గంజ్, చిక్కడపల్లి, నాంపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): "అరబ్ షేక్‌లు అక్రమ మానవ రవాణాదారులు. బాలికలను లైంగిక బానిసలుగా మార్చుతున్న భూతాలు. మత విశ్వాసాల పేరిట మానవత్వం మంటగలిసేలా ఉన్న వారి దుశ్చర్యలు క్షమించరాని నేరం. అరబ్ షేక్‌లు స్లేవ్ మాస్టర్స్ (బానిసలుగా మార్చే గురువులు). గొప్ప మతానికి సంబంధించిన విశ్వాసాలు, కట్టుబాట్లను విలాసాల కోసం వారు ఉల్లంఘిస్తున్నారు" అని నోబెల్ పురస్కార గ్రహీత కైలాశ్ సత్యార్థి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఆ షేక్‌ల కోసం పని చేసే ఐరోపా గ్యాంగ్‌ల ఆట కట్టించాలన్నారు. 'భారత్ యాత్ర' నగరానికి చేరుకున్న సందర్భంగా గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సభలో, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన మాట్లాడారు. అనంతరం 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. పెళ్లిళ్ల పేరుతో చిన్నారులను షేక్‌లు లైంగిక బానిసులుగా మార్చుతున్నారని, ఇది మానవత్వంపైనే జరుగుతున్న దాడి అని అన్నారు. తల్లిదండ్రుల నిరక్షరాస్యత, అజ్ఞానం, సామాజిక, ఆర్థిక స్థితగతులను ఆసరాగా చేసుకొని షేక్‌లు పేట్రేగిపోతున్నారన్నారు. అరబ్ షేక్‌లు ఎప్పటికీ భర్తలు కాలేరనే సంగతిని బాలికల తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. అరబ్ దేశాలు భూతల స్వర్గం. అక్కడికి వెళితే పిల్లలు సంతోషంగా ఉంటారన్నది అపోహేనన్నారు. పేదింటి బాలికలు షేక్‌ల బారిన పడకుండా ప్రభుత్వాలు, మత గురువులు చొరవ తీసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సురక్షితమైన నవ భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కైలాశ్ బతుకమ్మ ఆడారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బాల కార్మిక వ్యవస్థకు, ఇతర సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా సభికులతో ప్రతిజ్ఞ చేయించారు.



సత్యార్థికి జ్ఞాపికను అందజేస్తున్న స్పీకర్ మధుసూదనాచారి, మండలి చైర్మన్ స్వామిగౌడ్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, హోంమంత్రి నాయిని, ఎంపీ వినోద్



### ఒక్కో షేక్ చెరలో పదుల సంఖ్యలో అమ్మాయిలు

ఒక్కో అరబ్ షేక్ పదుల సంఖ్యలో అమ్మాయిలను పెళ్లి పేరిట మోసం చేస్తున్నారనిసత్యార్థి అన్నారు. డబ్బులకు కక్కుర్తిపడి వారికి స్థానిక ఏజెంట్లు సహకరిస్తున్నారని, వివాహం పేరిట అక్రమ రవాణాను ప్రభావితం చేస్తున్నారన్నారు. తొలుత ఏజెంట్ల వ్యవస్థ నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. "అక్రమ వివాహాల్లో 15 యేళ్లలోపు బాలికలే బాధితులుగా మారుతున్నారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరం. అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టకపోవడం వల్ల ఇప్పటికీ 14, 15 యేళ్లు, అంతకంటే తక్కువ వయసున్న అమ్మాయిలకు పెళ్లి చేస్తున్నారు. ఏజెంట్లను నమ్మి.. అరబ్ షేక్‌ల కామవాంఛకు బలై మోసపోతున్న వారు నిశ్శబ్దాన్ని ఛేధించాలి. తమకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి" అని అన్నారు. బాధితులు బయటకు వస్తేనే.. మరొకరికి మోసం జరగకుండా ఉంటుందన్నారు.

### మిషన్ కాకతీయ.. దేశమంతా ఉండాలి

చెరువుల పునరుద్ధరణ కోసం తెలంగాణ పభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకం దేశమంతా ఉండాల్సిన పథకమని కైలాశ్ సత్యార్థి అన్నారు. మూడేళ్లుగా ఈ పథకం ద్వారా పునరుద్ధరించిన చెరువుల సంఖ్య భారీగా ఉందని కొనియాడారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలో ఆయనకు అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, మండలి చైర్మన్ స్వామిగౌడ్, వైస్‌చైర్మన్ నేతి విద్యాసాగర్, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, ఎంపీలు వినోద్‌కుమార్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అసెంబ్లీ ఆవరణలోని అంబేడ్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసిన ఆయన నివాళులర్పించారు. అనంతరం మిషన్ కాకతీయపై రూపొందించిన డాక్యుమెంటరీని వీక్షించారు. పథకం అమలు తీరుపై ప్రశంసలు కురిపించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ వయసులో చిన్న రాష్ట్రమని, చిన్న పిల్లల రక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

### 53శాతం పిల్లలపై లైంగిక వేధింపులు

చిన్నారులను లైంగిక వేధింపులకు గురిచేసే వారిని సమాజం నుంచి బహిష్కరించాలని కైలాశ్ సత్యార్థి పిలుపునిచ్చారు. దేశంలో 53 శాతం మంది పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని అన్నారు. "పిల్లలకు ఇంట్లోనే రక్షణలేకుండా పోతోంది. ప్రతి 8నిమిషాలకో చిన్నారి అపహరణకు గురవుతోంది. చిన్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించిన కేసుల విచారణ త్వరితగతిన పూర్తయ్యేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాకో కోర్టు ఉండాలి. ఇందుకు ప్రత్యేక జడ్జీని నియమించాలి. ఈ దుశ్చర్యలపై విజయం సాధించే వరకు అవిశ్రాంత పోరాటం చేస్తాం" అన్నారు. అత్యాచారాలు, లైంగిక వేధింపులు, అక్రమ రవాణా, హింసకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నానని, 'భారత్ యాత్ర' ప్రధానోద్దేశ్యం అదేనన్నారు.

# నవభారత నిర్మాణానికి కృషి చేయాలి

**• నోబెల్ పురస్కార గ్రహీత కైలాశ్ సత్యార్థి**



కైలాశ్ సత్యార్థికి బతుకమ్మతో స్వాగతం పలుకుతున్న మహిళలు




మొహింజాహి మార్కెట్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు జరిగిన భారత్‌యాత్రలో పాల్గొన్న హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ప్రముఖ సినీ నటి అమల

**అఫ్జల్‌గంజ్:** నవభారత నిర్మాణానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నోబెల్ పురస్కార గ్రహీత కైలాశ్ సత్యార్థి పేర్కొన్నారు. భారత్‌యాత్ర గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిల్లలపై లైంగిక దాడులు, అక్రమ రవాణా, వెట్టి చాకిరి ఆగే వరకు తన పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో పిల్లలకు రక్షణ ఉన్నప్పుడే అన్ని రంగాల్లో సురక్షితంగా ఉంటుందన్నారు. నగరానికి చెందిన ఇద్దరు బాలికలు వ్యభిచార గృహాలకు బలవంతంగా తరలించబడి, అక్కడి నుంచి తప్పించుకోవడమే కాకుండా వందలాది మంది బాధితులను కాపాడడం అభినందనీయమన్నారు. హింసకు గురయ్యే చిన్నారులంతా తన బిడ్డలేనని, వారి కోసం నిరంతరం పోరాటం కొనసాగుతుందన్నారు. చిన్నారులను అక్రమ రవాణా చేసే వారు, కొనే వారి ఆటలు ఇక సాగవని అన్నారు. హింసకు గురయ్యే బాలికలకు తాను అండగా ఉంటానని, ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. బాలుర హింసపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడంపై సంతోషం వ్యక్తం చేశారు. బాలల భద్రతపై హైదరాబాద్‌లో వెలుగుతున్న కాగడాల వెలుగులు, పిల్లల నోటి నుంచి వస్తున్న నినాదాలు భారతదేశంతో పాటు యావత్ ప్రపంచానికి చాటి చెప్పేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం సభలో పాల్గొన్న వారితో ప్రమాణం చేయించారు. ఎంపీలు కే.కేశవరావు, వినోద్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బాలల భద్రత కోసం నిర్వహిస్తున్న భారత్‌యాత్ర అభినందనీయమన్నారు. దేశంలో నివసించే బాలికలంతా సురక్షితంగా ఉండాలనే ఉద్దేశంతో నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. ఇది ఒక్కరి వల్ల కాదని, సమాజంలో అందరూ తమవంతు బాధ్యతగా నిర్వహిస్తేనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ముస్లిం కమిటీ ప్రతినిధి ఆగాముజాహిద్ హుస్సేన్, క్యాథలిక్ కమిటీ ప్రతినిధి బబిత ఇబ్రహీం, క్రిస్టియన్ కమిటీ ప్రతినిధురాలు సోబా గోసా, ఆర్యసమాజ్ ప్రతినిధి హరికిషన్ వేదాంకర్, పార్సీ కమిటీ ప్రతినిధి ఓంమీన్ మజోక్లా, బ్రహ్మకుమారి అంజలి, మౌంట్‌పోర్టు ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ బ్రదర్ వర్గీస్, సిక్ కమిటీ ప్రతినిధి నానక్‌సింగ్, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవో సంస్థల ప్రతినిధులు, వేలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలలపై అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరు సాగాలి

**చిక్కడపల్లి:** బాలలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, భ్రూణహత్యలు, అక్రమ రవాణా నివారణకు నిరంతర పోరు సాగాలని నోబుల్ శాంతి బహుమతి గ్రహీత కైలాశ్ సత్యార్థి అన్నారు. భారతయాత్ర నగరానికి చేరుకున్న సందర్భంగా ఎంవీ ఫౌండేషన్ వారు గురువారం సాయంత్రం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశం, బాలల హక్కుల ధూంధాం కార్యక్రమంలో కైలాశ్ సత్యార్థి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి సాగుతున్న భారతయాత్ర అక్టోబర్ 16న న్యూఢిల్లీలో ముగుస్తుందని, అయినా పోరాటం ఆగదని అన్నారు. తెలంగాణలో ఉంటే తన ఇంట్లో ఉన్నట్టే ఉందని ఆనందం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా ఎంవీ ఫౌండేషన్ కార్యక్రమానికి రావాలని అనుకుంటున్నానని, ఇన్నాళ్లకు కోరిక తీరిందని అన్నారు. కార్యక్రమంలో సత్యార్థి భార్య సుమేధ, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత శాంతాసిన్హా, అప్సా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### బతుకమ్మ ఆడిన కైలాశ్ సత్యార్థి

కైలాశ్ సత్యార్థి బాలలతో కలిసి బతుకమ్మ ఆడారు. పిల్లల్ని పరిచయం చేసుకుని వారితో మాట్లాడారు. అంతకుముందు 'బాలలను రక్షిద్దాం' అంటూ బాలలు చేసిన ప్రదర్శన ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా కైలాశ్ సత్యార్థితో ఫొటో దిగేందుకు పలువురు ఆసక్తి కనబరచారు.

### బాల్యాన్ని కాపాడితేనే దేశం సురక్షితం

**నాంపల్లి :** బాల్యాన్ని కాపాడితే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు సురక్షితంగా ఉంటుందని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాశ్ సత్యార్థి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో గురువారం రాష్ట్ర శిశు, మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాల కార్మిక వ్యవస్థకు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్రంలో సుమారు 84 వేల మందిని ప్రమాదాల నుంచి విముక్తుల్ని చేశామని రాష్ట్ర శిశు, మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేందర్ వివరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో శిశు, మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి జగదీశ్, రాష్ట్ర జువెనల్ హోం డైరెక్టర్ శైలజ, శిశు మహిళా సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీదేవి, లీగల్ అథారిటీ సర్వీసెస్ ప్రతినిధి మధుసూదన్ పాల్గొన్నారు.




రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సంతకం చేస్తున్న కైలాశ్ సత్యా...





**ఒక వ్యక్తి.. మహాశక్తి**

బాలల భద్రత-భారత భద్రత నినాదంతో నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి చేపట్టిన భారత్ యాత్రలో భాగంగా నగరానికి గురువారం చేరుకున్నారు. ప్రతిక్షణం.. కార్యక్రమాలతో ఊపిరి సలపకుండా గడిపిన ఆయన రవీంద్రభారతిలో.. ఒక కార్యక్రమంలో ..

వివరాలు 15

## ...ు భేష్..!

...ు)

...ంగాణలో సైతం యాత్రకు ...ర్మిక వ్యవస్థ నిర్మూలనకు ...వరణలో మిషన్ కాకతీయ ...చాలా బాగుందని ప్రశంసిం ...కి జలకల వచ్చిందన్నారు. ...పడితే చెరువులు నీటితో ...అసెంబ్లీకి వచ్చిన సత్యార్థికి ...మండలి చైర్మన్ స్వామిగౌడ్, ...మంత్రులు కడియం శ్రీహరి, ...రెడ్డి, కేటీఆర్, హరీష్‌రావు, ...చార్యులు ఘన స్వాగతం ...రిచయం చేశారు. ఆ తర్వాత ... డాక్యుమెంటరీని సత్యార్థి ...కాన్ని వివరించారు. రాష్ట్ర ...న్న పథకా లను గూర్చి ...ంపి కె కేశవరావుతో పాటు ...రు. ఈ సందర్భంగా తమ ...ంచారు. గంట పాటు భోజ ... సత్యార్థి యాత్రకు బయలు ... జాతిపిత మహాత్మా గాంధీ ... నివాళులు అర్పించారు.

## ... ఎల్‌టీసీ రద్దు

...తో కూడిన ప్రయాణ భత్యా ...లిచ్చింది. పనిచేసే కేంద్రాల ...మాణించిన టిక్కెట్ల ఆధారం ...సీ చెల్లించే విధా నాన్ని రద్దు ... రైళ్లలో తత్కాల్ చార్జీలను ...చెల్లించే విషయమై కొత్తగా ...వర్తించేవిధంగా ఉత్తర్వులు ...ని ప్రదేశాలకు వెళ్లవ లసి ...ారం బదిలీ అయిన ప్పుడు ...తం ఆధారంగా చెల్లిస్తారు. ...్లించే విషయంలో సెంట్రల్

# బాల్యానికి భరోసా కల్పిద్దాం

- సామాజిక బాధ్యతగా సహకరించండి
- పేదరికంతోనే బాల కార్మిక వ్యవస్థ
- వాణిజ్య యాజమాన్య నిపుణులతో నోబుల్ గ్రహీత కైలాష్ సత్యార్థి ఇష్టాగోష్ఠి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ** : భారత్‌ను చిన్న పిల్లలకు సురక్షితమైన దేశంగా తీర్చిదిద్దడంలో వ్యాపార, సామాజికవేత్తలు భాగస్వాములు కావాలని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి పిలుపునిచ్చారు. సామాజిక రుగ్మతలను అధిగమించేందుకు అవసరమైన సాంకేతిక, వ్యాపారపరమైన పరిష్కారాలు చూపించాలని ఆయన కోరారు. వ్యాపారాన్ని ఎలా నిర్వహించాలో, లావాదేవీల్లో తలెత్తే సమస్యలను ఎలా అధిగమించాలో వాణిజ్యవేత్తలకు బాగా తెలుసునని, అలాగే సామాజిక రుగ్మతల పరిష్కారంలో కూడా తమ అనుభవాలను అందించాలని ఆయన కోరారు. పిల్లలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణాను నిరోధించాలన్న నినాదంతో నిర్వహిస్తున్న ర్యాలీ సందర్భంగా హైదరాబాద్‌లో పారిశ్రామిక ప్రతినిధుల తో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐఐ, హైసియా, హైదరాబాద్ ఏంజిల్స్, టై హైదరాబాద్, టిక్కీ తదితర అసోసియేషన్లకు చెందిన 150 మంది ప్రతినిధులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సత్యార్థి మాట్లాడుతూ, దేశంలో పేదరికంతోనే బాల కార్మిక వ్యవస్థపెరిగిపోతోందని అన్నారు. పిల్లలకు విద్యా, ఆరోగ్యం, భద్రత కల్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో పౌర సమాజంతో పాటు వ్యాపార, వాణిజ్య వర్గాలు కీలకపాత్ర పోషించాలని ఆయన కోరారు. పిల్లల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, గృహ హింస, బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా తాను చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని సత్యార్థి కోరారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు తమకున్న అనుభవాలు, నిర్వహణా వ్యూహాలు, వనరులతో ఈ ఉద్యమానికి సహకరించాలని కోరారు. పేదరికంతో ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును ఫణంగా పెట్టి బతుక ుదెరువు కోసం బాల కార్మికులుగా తయారు చేస్తున్నారని



ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కల్మషం లేని చిన్నపిల్లల ఆలోచనలకు పదునుపెట్టి వారి భవిష్యత్తుకు బంగారుబాట వేయాల్సిన బాధ్యత మనపై ఉందని సత్యార్థి అన్నారు. వ్యాపార, వాణిజ్యవర్గాలు తమ రంగాల్లో ఎంతో విజయవంతంగా రానిస్తున్నారని, సామాజిక బాధ్యతగా పిల్లలకు భవిష్యత్తు కల్పించే ఉద్యమంలో సహకరించాలని సత్యార్థి కోరారు. అలాగే తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెరగాలని, తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యా, వారి స్వేచ్ఛకు అవకాశం కల్పించాలని సూచించారు. 1980లో భారత్‌లో ఈ ఉద్యమాన్ని ప్రారంభించి ఇప్పుడు 44 దేశాలకు విస్తరించామని తెలిపారు. దేశంలోని పిల్లలందరూ విద్యావంతులైతే జాతీయ స్థూల ఉత్పత్తి మరో 3శాతం పెరుగుతుందని ఆయన చెప్పారు. పిల్లలకు విద్యను అందించడం రాజ్యాంగ హక్కు కానప్పటికీ మానవ హక్కులుగా అంతర్జాతీయ వేదికలు గుర్తించాయని ఆయన చెప్పారు. రాజ్యాంగ హక్కుగా కల్పించేందుకు తాము పోరా టం చేసి ఐదున్నర నెలలపాటు దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వ హించా మని, దీంతో రాజకీయ ఒత్తిడి పెరిగి రాజ్యాంగ సవర ణ చేశారని సత్యార్థి చెప్పారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఏదై నా సాధ్యమవుతుందని ఈ అంశం స్పష్టం చేస్తుందని అన్నా రు.

పిల్లలపై లైంగిక వేధింపులు, అత్యాచా రాలు, గల్ఫ్ దేశాల కు అక్రమ రవాణా చేయడాన్ని వ్యతిరేకి స్తూ తాను యుద్ధం ప్రకటించానని సత్యార్థి చెప్పారు. దీనిపై సమాజం నుంచి మద్దతు కోరుతూ ఈనెల 11న కన్యాకు మారిలో ప్రారంభించిన తమ ర్యాలీ 22 రాష్ట్రాల మీదుగా 11వేల కిలోమీటర్లు పయనించి అక్టోబర్ 15న ఢిల్లీ చేరుతుందని సత్యార్థి తెలిపారు. ఈ ర్యాలీ మార్గంలోని అనేక నగరాల్లో విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర పౌర సమాజ సంస్థలను కలిసి తన ఉద్యమానికి మద్దతు కోరుతున్నానని చెప్పారు. ఈ కార్యక్రమానికి డిస్‌రప్ట్ థింకింగ్ సహ వ్యవస్థా పకుడు వివేక్ వర్మ స్వాగతం పలికారు. అనంతరం భారత్‌ను పిల్లలకు సురక్షితమైన దేశం గా తీర్చిదిద్దడంలో తాను భాగ స్వామిని అవుతానని ఈ సమావేశంలో పాల్గొన్న వారిచేత ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

## సురక్షిత తెలంగాణ లక్ష్యం కావాలి

### కైలాష్ సత్యార్థి పిలుపు




లైంగిక వేధింపులు లేని సురక్షిత తెలంగాణ రాష్ట్రం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని నోబుల్ అవార్డు గ్రహీత డా.కైలాశ్ సత్యార్థి పిలుపునిచ్చారు. గురువారం రవీంద్రభారతిలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో సురక్షిత బచపన్-సురక్షిత భారత్ అన్న అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్యార్థి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.బాలలపై లైంగిక వేధింపులు అధికమవుతున్నాయని ఆందోళన వెలిబుచ్చా రు. తమపట్ల జరుగున్న లైంగిక వేధింపులను తల్లితండ్రులకు చెబితే ఏమవుతుందో అన్న భయం పిల్లల్లో ఉందన్నారు. పిల్లలు లైంగిక వేధింపులకు గురవుతున్న విషయం పదిమందికీ తెలిస్తే పరువు పోతుందని పెద్దలు భావించటం వల్లనే ఈ దాడులకు అడ్డుకట్ట పడటం లేదన్నారు. తల్లితండ్రులు పిల్లలతో కొంత సమయం గడపాలన్నారు. తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణం కల్పించాలన్నారు. బాలలు , మహిళలు తమ ప ట్ల లైంగిక దాడులు జరిగే అవకాశాలను పసిగట్టి అప్రమత్తంగా ఉండాలని , అవసరమైతే రక్షణకోసం గట్టిగా అరిచి చుట్టుపక్కల వారి దృష్టిని ఆకర్షించాలన్నారు. లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా నాలుగు దశాబ్దాలుగా పోరాటం చేస్తూనే ఉన్నట్టు వెల్లడించారు. వెట్టిచాకిరి, దోపిడీ, లైంగిక దాడులు వంటి సమస్యలనుంచి ఇప్పటివరకూ 84వేల మందిని కాపాడగలిగినట్టు తెలిపారు. మహిళలకు అన్నిరంగాల్లో ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. క్రియాశీలక రాజకీయాల్లో కూడా రాణించి నాయకత్వం స్థాయికి ఎదగాలన్నారు. బాలికలు, మహిళలు సమానంగా గౌరవింపబడేలా సమగ్ర విధానం కావాలని అదిశగా ప్రయత్నం చేస్తున్నట్టు వెల్లడించారు. మహిళల లేంగింక వేధింపులకు వ్యతిరేకంగా కృషి చేస్తామని సత్యార్థి సమావేశంలో పాల్గొన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ , డైరెక్టర్ విజయేందిర, జేడి కేఆర్ఎస్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ కాకతీయ భేష్..!

నోబుల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి

అసెంబ్లీలో ఘన స్వాగతం

స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులతో ఇష్టాగోష్టి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** మహిళల అక్రమ రవాణా, లైంగిక దాడులకు వ్యతిరేకంగా తమ యుద్ధం కొనసాగుతుందని నోబెల్ అవార్డు గ్రహిత కైలాశ్ సత్యార్థి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకం చాలా బాగుందని కితాబిచ్చారు. భారత యాత్రలో భాగంగా హైదరాబాద్ వచ్చిన సత్యార్థికి శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ గురువారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో సత్యార్థి మాట్లాడారు. తాము చేపట్టిన యాత్రకు దేశవ్యాప్తంగా వేలాది మంది యువకులు మద్దతు ➪ 10వ పేజీలో...

# మిషన్ కాకతీయ భేష్..!

(మొదటిపేజీ తరువాయి)

పలుకుతున్నారని చెప్పారు. కొత్త రాష్ట్రమైన తెలంగాణలో సైతం యాత్రకు విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరి సహకారం అవసరమన్నారు. అసెంబ్లీ ఆవరణలో మిషన్ కాకతీయ పథకం డాక్యుమెంటరీని చూశానని, ఈ పథకం చాలా బాగుందని ప్రశంసించారు. చెరువుల్లో పూడిక తీసిన తర్వాత వాటికి జలకల వచ్చిందన్నారు. దేశమంతా మిషన్ కాకతీయ పథకాన్ని చేపడితే చెరువులు నీటితో కలకలలాడుతాయన్నారు. అంతకు ముందు అసెంబ్లీకి వచ్చిన సత్యార్థికి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి, మండలి చైర్మన్ స్వామిగౌడ్, వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు, ఉప ముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ ,మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, హరీష్‌రావు, జగదీష్ రెడ్డి, శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఘన స్వాగతం పలికారు. ఎంపి వినోద్ మంత్రులను సత్యార్థికి పరిచయం చేశారు. ఆ తర్వాత లాబీల్లో 8 నిమిషాల నిడివి గల మిషన్ కాకతీయ డాక్యుమెంటరీని సత్యార్థి చూశారు. హరీష్‌రావు మిషన్ కాకతీయ పథకాన్ని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో చేపడుతున్న పథకా లను గూర్చి కడియం శ్రీహరి ఇతర మంత్రులు చెప్పారు. ఎంపి కె కేశవరావుతో పాటు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కూడా సత్యార్థిని కలిశారు. ఈ సందర్భంగా తమ యాత్ర విశేషాలను సత్యార్థి మంత్రులకు వివరించారు. గంట పాటు భోజనంతో పాటు ఇష్టాగోష్టిగా మాట్లాడిన అనంతరం సత్యార్థి యాత్రకు బయలు దేరి వెళ్లారు. తొలుత అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి సత్యార్థి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# 'మిషన్ కాకతీయ' దేశమంతటా ఉండాలి

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నతమైనవి
- నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి
- శాసనసభలో స్పీకర్, మండలి ఛైర్మన్, మంత్రులతో సమావేశం

ఈనాడు, హైదరాబాద్, అబిడ్స్, అమీర్‌పేట, న్యూస్ టుడే: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మిషన్ కాకతీయ' పథకాన్ని నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి ప్రశంసించారు. దేశమంతటా ఇలాంటి పథకాలు ఉండాలన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నతమైనవని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న భారత్ యాత్రలో భాగంగా గురువారం ఆయన తెలంగాణ శాసనసభకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు శాసనసభాపతి మధుసూదనాచారి, మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, ఉపముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్, నాయిని నర్సింహారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎంపీలు కేశవరావు, వినోద్‌కుమార్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కైలాష్ సత్యార్థి శాసనసభ ఆవరణలోని మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన శాసనసభాపతి కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిషన్ కాకతీయపై ఎనిమిది నిమిషాల లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. మంత్రి హరీశ్‌రావు ఈ కార్యక్రమం గురించి వివరించారు. మిషన్ కాకతీయ పథకం చిన్ననీటి వనరులకు ప్రాణం పోసిందన్నారు. దీని కింద భారీఎత్తున చెరువులను పునరుద్ధరించారని, వీటి ద్వారా ప్రజలకు, రైతులకు ఎంతో మేలు జరుగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు సభాపతి, ఇతర ప్రతినిధులు శాలువాను సమర్పించి, జ్ఞాపికతో సత్కరించారు. అనంతరం శాసనసభ బయట కైలాష్ సత్యార్థి విలేకరులతో మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ చంటిబిడ్డలాంటిదని, ఉన్నతమైన ఆశయాలు, లక్ష్యాలతో ముందుకెళ్తోందన్నారు. తాను చేపట్టిన బాలల హక్కుల యాత్రకు రాష్ట్రంలో మంచి స్పందన లభించిందన్నారు. ఈ యాత్రలో యువత, మేధావులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



శాసనసభను సందర్శించిన సందర్భంగా.. నోబెల్ అవార్డు గ్రహీత కైలాష్ సత్యార్థిని సత్కరించి జ్ఞాపికను అందజేస్తున్న శాసన సభాపతి మధుసూదనాచారి, మండలి ఛైర్మన్ స్వామిగౌడ్. చిత్రంలో ఉపముఖ్య మంత్రి మహమూద్ అలీ, మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎంపీలు వినోద్‌కుమార్, మల్లారెడ్డి

### పిల్లలపై లైంగిక దాడులు ఆగే వరకు పోరాటం

పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు ఆగే వరకు పోరాటం సాగిస్తానని, సురక్షితమైన భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కైలాష్ సత్యార్థి పిలుపునిచ్చారు. పిల్లల్ని రక్షించండి - దేశాన్ని రక్షించండి, ఈ రెండు చేస్తే అన్ని మతాలు, ధర్మాలు, సంస్కృతులను కాపాడుకున్నట్లేనని పేర్కొన్నారు. హైదరాబాద్ ఎగ్జిబిషన్ మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ.. కన్యాకుమారిలో మొదలుపెట్టిన భారత్ యాత్ర అక్టోబరు 16న దిల్లీలో జరిగే బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. గత ఏడాది బాలలపై లైంగిక దాడులకు సంబంధించి 15 వేల కేసులు నమోదు కాగా అందులో 4 శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడ్డాయని, ఆరు శాతం కేసులు వీగిపోగా, తొంభై శాతం కేసులు అపరిష్కృతంగా ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సరికొత్త సంకల్పంతో వీటి నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. 'మేక్ ఇండియా-సేఫ్ ఇండియా', 'మేక్ తెలంగాణ-సేఫ్ తెలంగాణ' నినాదంతో అందరూ కలిసి ఇక్కడి పిల్లల అభ్యున్నతి కోసం కృషి చేస్తారన్న నమ్మకం తనకుందన్నారు.

### సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం

సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని పారిశ్రామిక వేత్తలకు కైలాష్ సత్యార్థి సూచించారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యారు. 'డిస్రప్ట్ థింకింగ్' సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యార్థి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడేందుకు అన్ని వర్గాల్లో మౌఖిక, చట్టపరమైన అవగాహన కలిగించాల్సి ఉందన్నారు.



## విరబూసి

బతుకమ్మ సంబురాల్లో భాగంగ
త్యాల పురాతన పాఠశాల ప్రాంగ
దోత్సహాల మధ్య పువ్వు ఆకార
కెమేరాతో బంధించగా ఇలా ఆవి



గురువారం హైదరాబాద్
బతుకమ్మ వేడుకలో మహి
ఆడుతున్న మం

## సింగరేణి అభివృద్ధికి టీబీజీకేఎస్‌నే గెలిపించాలి

### సంఘం గౌరవాధ్యక్షురాలు, ఎంపీ కవిత

ఈనాడు, హైదరాబాద్: సింగరేణి సంస్థ సర్వతోముఖాభివృద్ధి కోసం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘాన్నే గెలిపించాలని ఆ సంఘం గౌరవాధ్యక్షురాలు, ఎంపీ కల్వకుంట్ల కవిత సూచించారు. కార్మికుల అభ్యున్నతే సంస్థ లక్ష్యమని తెలిపారు. సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం, జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీలు గురు

## గ్రూపు-1 అభ్యర్థి వ్యాజ్యం కొట్టివేత

- మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసిన ఉమ్మడి హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: మెయిన్ పరీక్షలన్నింటితో పాటు మౌఖిక పరీక్షలకు హాజరైనవారు మాత్రమే గ్రూపు-1 పోస్టులకు అర్హులన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) వాదనతో ఉమ్మడి హైకోర్టు ఏకీభవించింది. మెయిన్స్‌లో అన్ని పేపర్లు రాయకున్నా తన

...ర్లను రాయకపోవడంతో టీఎస్‌పీఎస్సీ మౌఖిక పరీక్షలకు అనుమతించలేదు. దీన్ని సవాలు చేస్తూ ఆయన హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడంతో జులై 24 నుంచి అక్టోబరు 10వరకు జరిగే మౌఖిక పరీక్షలకు అనుమతించాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ ఒక పోస్టును రిజర్వు చేయాలని ఆదేశించింది. ఈ మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలంటూ టీఎస్‌పీఎస్సీ దాఖలు వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై తాజాగా విచారణ చేపట్టగా

## 113.47 టీఎంసీలకు చేరిన శ్రీశైలం నీటిమట్టం

- 97 వేల క్యూసెక్కుల వరద రాక
- నారాయణపూర్ నుంచి 55 వేల క్యూసెక్కుల విడుదల

ఈనాడు, హైదరాబాద్: శ్రీశైలం జలాశయంలోకి వరద రాక కొనసాగుతోంది. పూర్తి స్థాయి నీటిమట్టం 215.80 టీఎంసీలు కాగా గురువారం సాయంత్రానికి 113.

## శాసనసభ ప్రాంగణ

ఈనాడు, హైదరాబాద్: శాస
వేడుకలు ఘనంగా జరిగాయి. శ
వాలను ప్రారంభించారు. శాసన
ఈ సందర్భంగా మహిళలతో
పాటు దాండియాలో పాల్గొన్నార
లయంలోనూ అధికారిణులు, ఉ
పండగను నిర్వహించారు.

# బాల్యాన్ని రక్షిస్తే.. జాతిని రక్షించుకున్నట్లే

## నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి



బతుకమ్మ ఆడుతున్న కైలాష్ సత్యార్థి

రవీంద్రభారతి: బాల్యాన్ని కాపాడుకుంటే.. భారత జాతిని సంరక్షించుకున్నట్లే అని నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి అన్నారు. భారత్‌యాత్రలో భాగంగా గురువారం రవీంద్రభారతిలో కైలాష్ సత్యార్థికి ఆత్మీయ సత్కార సభ నిర్వహించారు. ఎన్‌సీసీ క్యాడెట్లు కవాతు చేయగా పిల్లలు ఆటా.. పాటలతో స్వాగతం పలికారు. అమ్మాయిలు బతుకమ్మలు ఆడుతుంటే.. కైలాష్ సత్యార్థి అడుగులు వేసి పిల్లలను ఉత్సాహపరిచారు. సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రస్తుత భారతీయ సమాజాన్ని బాలకార్మిక వ్యవస్థ, మహిళా అక్రమ రవాణా, అత్యాచారం అనే భయంకర మానసిక రోగాలు పట్టిపీడిస్తున్నాయని, వాటిని మనసు మూలల్లోంచి పెకిలించకపోతే.. కుటుంబ జీవన వ్యవస్థ చిన్నాభిన్నామయ్యే ప్రమాదం ఉందన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి కె. జగదీశ్వర్, డైరెక్టర్ విజయేంద్ర బోయి, జువైనల్ వెల్ఫేర్ శాఖ సంచాలకురాలు శైలజా, మెట్రోపాలిటన్ జడ్జీ నాగ రాజు, స్టేట్ లీగల్ సెల్ అథారిటీ నుంచి మధుసూదన్ తదితరులు మాట్లాడారు. కైలాష్ సత్యార్థి, ఆయన సతీమణి సుమేధా సత్యార్థిలను రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అధికారులు సత్కరించారు.

### సమష్టి కృషితోనే ...

బాగ్‌లింగంపల్లి: బాలల రక్షణే దేశ రక్షణ అని నోబెల్ పురస్కార గ్రహీత కైలాష్ సత్యార్థి అన్నారు. ఆయన చేపట్టిన 'భారత్ యాత్ర' గురువారం రాత్రి సుందరయ్య కళానిలయంకు చేరింది. యాత్ర రాష్ట్ర సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 'ధూంధాం' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. బాలలపై జరుగుతున్న లైంగిక దాడులు, అక్రమ రవాణా, భ్రూణహత్యలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిరంతరం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. దీనికి సమష్టి కృషి అవసరమన్నారు. రామన్‌మెగసెసే పురస్కార గ్రహీత, ప్రొ. శాంతాసిన్హా మాట్లాడుతూ ఈ యాత్ర కన్యాకుమారిలో ప్రారంభమై త్రివేంద్రం, బెంగళూర్, ఆంధ్రప్రదేశ్ మీదుగా తెలంగాణకు చేరిందని. . అక్టోబరు 16న ఢిల్లీలో ముగుస్తుందన్నారు. కైలాష్ సత్యార్థి సహచరి సుమేధా బాలలతో కలసి బతుకమ్మ నృత్యంలో పాల్గొన్నారు. బాలల హక్కుల సంఘాల ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సుందరయ్య కళా నిలయంలో విద్యార్థినుల సందడి

# Help end child abuse, big guns told

OUR BUREAU

**Hyderabad:** Nobel laureate Kailash Satyarthi urged major industrialists to come up with innovative technological and business solutions for social problems. Technology must put an end to sexual abuse and child trafficking, he added while interacting with more than 150 industry leaders including organisations like CII, HYSEA, TiE Telangana Chamber of Commerce and Industry on Thursday. Addressing the gathering, the Nobel laureate said though they knew how to run the business, doing business only for making profits was wrong. He said that the business community also has a social responsibility. He asked them to join in his fight against child abuse to prevent violence against children. You are the change agents, he told the business captions, who were present in large numbers to listen to him. Kailash Satyarthi said that children were not safe anywhere and were facing threats everywhere. Children were not safe in their homes, in their neighbourhood and even in their schools, he lamented.

Anyone can turn into a predator, he added. He said that in the name of family honour and shame, the voices of victims were being supressed at every point, he said. Parents have no time for their children. Children have nobody at home to share their pain and misery. They were feelings suffocated from inside, he said. The Nobel laurate said that education was not a constitutional right in India in the beginning. The Right to Education has been recognised as a human right in a number of international conventions. "We fought to make it a constitutional right. We took out a march across India for five-and-a-half months. As a result, the Right to Education (RTE) was enacted in August 2009 by amending the Constitution. This was possible because of the power of people", he added. He said that he declared a war on rape, sexual abuse, trafficking and violence against children. "I am marching to end this moral epidemic that is destroying the spirit of our generation. This march, the Bharath Yatra was started from Kanyakumari on September 11 and would culminate in New Delhi on October 15. But the war against the social evils would continue till we win", he told the gathering. He said that he wanted one crore Indians to pledge their support for opposing violence in any form against children and the industrialists readily pledged to fight against any violence against children. Replying to a question whether the people of India have become immune to violence against children, Satyarthi replied that he didn't think Indian citizens became immune, but only became passive.

Later, the Bharat Yatra rally was taken out from Moazzam Jahi market to Exhibition Grounds at Nampally in which NGOs, Amala Akkineni, Home Minister Nayani Narsimha Reddy, etc, took part.

He also visited the Telangana State Assembly building where he was received by Speaker S Madhusudhan Chary, Deputy Chief Minister Kadiam Srihari, Home Minister N Narsimha Reddy, Ministers T Harish Rao, K T Rama Rao, G Jagadish Reddy, MPs B Vinod Kumar, Konda Vishweshwar Reddy and other officials.

# మేక్.. తెలంగాణ సేఫ్

## చిన్నారులు, మహిళల అక్రమ రవాణాను అడ్డుకుందాం

- 'సేఫ్ తెలంగాణ' నినాదంతో ముందుకెళ్తాం
- నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి పిలుపు
- అసెంబ్లీలో స్పీకర్, చైర్మన్ ఘనస్వాగతం
- మిషన్ కాకతీయ భేష్: సత్యార్థి ప్రశంస



హైదరాబాద్, సెప్టెంబరు 21 (మనం ప్రతినిధి) :

భారత్ యాత్రలో భాగంగా తెలంగాణలో పర్యటిస్తున్న నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. నీటి వనరులను సంరక్షించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకాన్ని ఆయన కొనియాడారు. గురువారం తెలంగాణ శాసనసభను సందర్శించిన కైలాస్ సత్యార్థి అసెంబ్లీ ఆవరణలో ఎనిమిది నిమిషాల నిడివిగల మిషన్ కాకతీయ డాక్యుమెంటరీని వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. ఇలాంటి పథకాలు దేశమంతటా ఉండాలంటూ మిషన్ కాకతీయను ప్రశంసించారు. మూడేళ్లలో ఈ పథకం కింద పునరుద్ధరించిన చెరువులు నిండుగా నీటితో కళకళలాడుతున్నాయని కితాబిచ్చారు. అంతకుముందు సత్యార్థికి స్పీకర్ మధుసూదనాచారి. మండలి చైర్మన్ స్వామిగౌడ్, ఉపముఖ్య మంత్రులు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, ఎంపీలు కేశవరావు. వినోద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, జీహెచ్ఎంపీ

మిగతా 6లో..



## మేక్.. తెలంగాణ సేఫ్

(మొదటి పేజీ తరువాయి)

మేయర్ బొంతు రామ్మోహన్, అసెంబ్లీ కార్యదరన్శి నర్సింహాచార్యులు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కైలాశ్ సత్యార్థి మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి ఎన్జీవోలు అద్భుతంగా పని చేస్తున్నాయి.. మేక్ తెలంగాణ సేఫ్ తెలంగాణ అన్న నినాదంతో యువత ముందుకెళ్లాలి.అప్పుడే మేక్ ఇండియా సేఫ్ ఇండియా సాధ్యం అవుతుంది. పిల్లల ఆక్రందనలు ఆగే అంతవరకు నా యుద్ధం కొనసాగుతూనే ఉంటుంది. సురక్షితమైన భారత్ ను చూడాలన్నదే నా కల. అది సాకారమయ్యే వరకూ నా పోరాటం కొనసాగుతుంది. పిల్లల హక్కుల్ని పరిరక్షించుకోగలిగినపుడే దేశాన్ని రక్షించుకోగలుగుతాం. కులమతాలకు అతీతంగా పిల్లల హక్కుల్ని పరిరక్షించుకోడానికి ముందుకు రావాలి. యాంటీ ట్రాఫికింగ్ బిల్ ను చట్టసభల్లో వెంటనే ఆమోదించి పిల్లలను కాపాడాలి. చట్టాలను మరింత కఠినతరం చేయాలి. తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యంత చిన్న వయసు గల రాష్ట్రం. తెలంగాణ యువత అంతకుడా మహాసముద్రం అంత ఆశయం తో ముందుకువెళ్లాలి. చైల్డ్, విమెన్ ట్రాఫికింగ్ , బాల్య వివాహాలను అంతమొందించాలి" అని పేర్కొన్నారు. హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో కైలాశ్ సత్యార్థి పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొహంజాహి మార్కెట్ క్రాస్ రోడ్ నుంచి నాంపల్లి






హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న నోబెల్ శాంతి అవార్డు గ్రహీత కైలస్ సత్యార్థి ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# బాలల రక్షణ కోసం ఐక్య ఉద్యమం

**సురక్షా భారత్ కోసమే యాత్ర**

**భారత్‌యాత్రలో నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యర్థి**

**ఎంజే మార్కెట్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు ర్యాలీ**



9లో

## బాలల రక్షణ కోసం ఐక్య ఉద్యమం

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

దేశంలోని బాలల రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని నోబెల్ బహుమతి గ్రహీత కైలాశ్ సత్యర్థి తెలిపారు. పిల్లలు సురక్షితంగా ఉండేంత వరకూ తాను విశ్రమించబోనని చెప్పారు. బాలలపై లైంగికవేధింపులు, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఈనెల11న కన్యాకుమారిలోలో ప్రారంభమైన భారత్‌యాత్ర హైదరాబాద్ చేరుకున్నది. గురువారం ఎంజే మార్కెట్ నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. దీనిలో రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎంపీలు కె కేశవరావు, వినోద్‌కుమార్, విశ్వేశ్వర్‌రెడ్డి, సినీనటి అమల తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగసభలో కైలాశ్ సత్యర్థి మాట్లాడుతూ...బాలల హక్కుల పరిరక్షణ కోసం కుల, మతాలకు అతీతంగా కృషి చేయాలని కోరారు. దేశంలో బాలలపై దాడులు పెరుగుతున్నాయని, బడులు కూడా సురక్షితంగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే యువత ఎక్కువగా తెలంగాణలో ఉందనీ, బాలికలపై జరిగే లైంగిక దాడుల నివారణకు వారంతా కృషి చేయాలని కోరారు. బాలలపై దాడులు, బాలకార్మికులు లేని దేశం కావాలని అన్నారు. 'మేక్ తెలంగాణ–సేఫ్ తెలంగాణ' నినాదంతో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. దీనికోసం ప్రభుత్వం, స్వచ్ఛంధ సంస్థలు, కార్పొరేట్, మత సంస్థలు ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం బాలల రక్షణకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు బాలబాలికలపై జరుగుతున్న దాడులపై నిశబ్దాన్ని విడనాడాలని, భావాలను స్వేచ్ఛగా చెప్పాలని కోరారు. ఎంపీలు కె కేశవరావు, వినోద్‌కుమార్, విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ...సత్యార్థి భారత్‌యాత్రకు తెలంగాణ ప్రభుత్వం తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పాఠ్యపుస్తకాల్లో లైంగిక దాడులకు సంబంధించిన అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని కోరారు. బాలల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్‌పర్సన్ శాంతాసిన్హా, మతగురువులు హరికిషన్, విఠల్‌రావు, బీకే రజిని, ముజాహిద్ హుస్సేన్, అవినాశ్ సింగ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సునితా కృష్ణన్, రమేశ్, ప్రకాశ్, రాముగౌడ్, లక్ష్మి, ఇందిరా,రజినీకాంత్,వివేక్, రోజి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 11న ప్రారంభమైన యాత్ర 22 రాష్ట్రాల మీదుగా 11వేల కిలోమీటర్ల మేర కొనసాగనున్నది. అక్టోబర్ 16న ఢిల్లీలో యాత్ర ముగియనున్నది.

**అసెంబ్లీ సందర్శన..:**తెలంగాణ అసెంబ్లీని కైలాశ్ సత్యర్థి సందర్శించారు. అసెంబ్లీ ఆవరణలోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ మధుసుదనాచారి, మండలి చైర్మెన్ స్వామిగౌడ్, డిప్యూటీసీఎం కడియం శ్రీహరి, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కె తారకరామారావు, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

# బాలలను కాపాడుకుందాం

- 'భారత్ యాత్ర'లో నోబెల్ గ్రహీత సత్యార్థి
- సురక్షిత తెలంగాణను నిర్మిద్దామంటూ పిలుపు

సాక్షి, హైదరాబాద్: ''పేద పిల్లల శ్రమను దోచుకునే, బాలలను పని వస్తువులుగా చూసే ధోరణులు అత్యంత హేయం. వీటివల్లే సమాజంలో బాలలపై లైంగిక దాడులు, వెట్టి చాకిరి, బానిసత్వం, అక్రమ రవాణా, వ్యభిచారం వంటివి ఇంకా కొనసాగుతున్నాయి'' అని నోబెల్ శాంతి పురస్కార గ్రహీత కైలాశ్ సత్యార్థి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జాఢ్యాలపై అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఇందుకోసమే ఈ నెల 11న కన్యాకుమారి నుంచి తాను భారత్ యాత్రను చేపట్టానన్నారు. యాత్ర హైదరాబాద్ చేరిన సందర్భంగా గురువారం పారిశ్రామికవేత్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. ''చదువుకున్న, మధ్య తరగతి కుటుంబాల పిల్లలు తమ కుటుంబీకుల చేతిలోనే లైంగిక వేధింపులకు గురవుతున్నారు. పిల్లలపై లైంగిక వేధింపుల కేసుల్లో 70 శాతం నిందితులు మేనమామ, చిన్నాన్న, పెదనాన్న వంటి సమీప బంధువులే. మధ్యతరగతి తల్లిదండ్రులకు పిల్లలతో గడిపే సమయం లేక వారికి రక్షణ కరువైంది. వీటిపై పిల్లలను చైతన్యపరిచేందుకు తల్లిదండ్రులకు సిగ్గు, బిడియం వంటివి అడ్డొస్తున్నాయి. గత నెలలో ముంబైలో ఓ ఐఏఎస్ దంపతుల 13 ఏళ్ల బాబు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతన్ని నలుగురు వ్యక్తులు లైంగికంగా వేధించారని తర్వాత తెలిసింది. ఇటీవల గుర్గావ్‌లో ఓ పాఠశాలలో 11 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి, హత్యకు గురయ్యాడు. మన దేశంలో 53 శాతం బాలలు లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారని పదేళ్ల కిందే కేంద్రం ఓ నివేదికలో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఓవైపు 22 కోట్ల మంది పెద్దలు నిరుద్యోగులున్నారు. మరోవైపు ఏకంగా 15 కోట్ల మంది బాల కార్మికులున్నారు''అని ఆవేదన వెలిబుచ్చారు. బాలలపై లైంగిక వేధింపులకు అడ్డుకట్ట వేసేందుకు కట్టుదిట్టమైన వ్యవస్థ, నాయకత్వం, సహకారం అవసరమన్నారు. బాలలపై ఎలాంటి అఘాయిత్యాలూ జరగనివ్వబోమంటూ కోటి మంది భారతీయులతో ప్రతిజ్ఞ చేయించడమే తమ లక్ష్యమని తెలిపారు.



భారత్ యాత్ర డిక్లరేషన్‌ను ప్రదర్శిస్తున్న కైలాశ్ సత్యార్థి, ఎంపీ కే.కేశవరావు, జాతీయ బాలల హక్కుల కమిషన్ మాజీ సభ్యురాలు శాంతా సిన్హా. చిత్రంలో ఎంపీలు విశ్వేశ్వర్‌రెడ్డి, వినోద్ తదితరులు

**ఈ పశువులకు దేశంలో చోటు లేదు**

హైదరాబాద్ పాతబస్తీలోని పేద ముస్లిం బాలికలను పెళ్లి పేరిట వంచిస్తున్న అరబ్ షేక్‌ల ముఠాను అరెస్టు చేసిన నగర పోలీసులను సత్యార్థి అభినందించారు. సురక్షిత తెలంగాణను నిర్మిద్దామంటూ పిలుపునిచ్చారు. ''ఈ బాలికలు దేశ మాత పుత్రికలు. వారిపై లైంగిక హింసను వ్యతిరేకించాలి. దీనిపై పాతబస్తీవాసుల్లో చైతన్యం కల్పించ... అరబ్ షేక్‌లు దశాబ్దాలుగా ఇక్కడికొచ్చి మన ... కలను సంతలో పశువుల మాదిరిగా కొంటునా... ఇలాంటి పశువులకు దేశంలో చోటు లేదు''అన...

**ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీ సభ**

భారత్ యాత్ర హైదరాబాద్ చేరిన సందర్భ... గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ... బహిరంగ సభ జరిగింది. బుద్ధుడు, గాంధీజీ ... దేశంలో చిన్నారుల అక్రమ రవాణాపై యుద్ధం... టిద్దామని సత్యార్థి పిలుపునిచ్చారు. ఈ ... తెలంగాణ కృషి చేస్తుందని ఆశాభావం వె...చ్చారు. ఎంపీలు కె.కేశవరావు, వినోద్‌కుమార్, ...శ్వర్‌రెడ్డి, జాతీయ బాలల హక్కుల కమిషన్ ... సభ్యురాలు శాంతా సిన్హా, ప్రజ్వల వ్యవస్... రాలు సునీతా కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## కైలాశ్ సత్యార్థికి అసెంబ్లీలో ఘనస్వాగతం

కైలాశ్ సత్యార్థికి ప్రభుత్వం ఘనస్వాగతం పలికింది. గురువారం అసెంబ్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన కైలాస్ సత్యార్థికి పలువురు మంత్రులు స్వాగతం పలికారు. అసెంబ్లీ ఆవరణలోని గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు కైలాశ్ నివాళులు అర్పించారు. సత్యార్థి గౌరవార్థం అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి విందు ఏర్పాటు చేశారు. అనంతరం స్పీకర్ చాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిషన్ కాకతీయపై డాక్యుమెంటరీని కైలాశ్ తిలకించారు. బాలల హక్కుల కోసం తాను నిర్వహిస్... యాత్రకు తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం, ... వోల నుంచి మద్దతు లభించిందన్నారు.

**మిషన్ కాకతీయకు కితాబు**

మిషన్ కాకతీయ పథకాన్ని కైలాశ్ సత్యార్థి ప్ర...సించారు. ఇలాంటి తరహా పథకాలు దేశమ...టా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్పీ... మధుసుదనాచారితో పాటు పలువురు నేత... కైలాశ్ సత్యార్థిని శాలువ, మెమొంటోలతో స...రించారు.

# Need to wage war against rape, says Kailash Satyarthi as 35-day 'Bharat yatra' reaches city

## Hyd Leg Of Rally Ends With Huge Rally At Nampally

TIMES NEWS NETWORK

**Hyderabad:** As the 35-day Bharat Yatra launched by Nobel laureate Kailash Satyarthi reached Hyderabad on Thursday, hundreds of supporters joined the one-km march that was flagged off from the Moazzam Jahi market. The city is among the 66 destinations that the march is expected to cover.

The yatra, launched in Kanyakumari on September 11, is part of the 'Surakshit Bachpan-Surakshit Bharat' campaign aimed at protesting against child rape and sexual abuse. Speaking about the three-year campaign, Satyarthi stressed the importance of increasing awareness about reporting of cases of child sexual abuse and protection of victims and witnesses during court trials.

"The spirit shown by Hyderabad, in terms of pledging their support to and joining the Bharat Yatra to make India safe for our children is what is needed across the country to combat this growing menace. The people gathered here have come to change this nation, to make India safe. You have come here to wage a war on rape, on sexual abuse, on child trafficking and we will win this war. The country's youngest state, Telangana must lead the way in protecting the youngest citizens of the country, our children," he said while addressing the massive gathering at Exhibition Grounds at Nampally, where the Hyderabad leg of the march culminated.

Satyarthi also stressed the importance of strengthening institutional response, including medical health and compensation to victims, and the need to increase conviction of child sexual abuse offenders in a time-bound manner across the country. "By keeping quiet, you are letting the perpetrators roam free without any guilt or punishment. Your silence is an encouragement to them to go down this heinous path," the Nobel laureate added.

Rajya Sabha MP Keshav Rao, who was present at the event, also called for increased focus on child protection in the country. "We need action now. Child protection is a process. There is a problem that we are not able to solve in spite all of all the stringent laws in place to protect child rights. The problem is that society has not changed," said Rao.

The yatra will draw to a close on October 16 at New Delhi after covering more than 11,000 km across 22 states. Chennai, Bengaluru, Hyderabad, Mumbai, Guwahati, Bhopal, Jaipur and Srinagar are a few key cities that the rally will be covering.

P Ajikumar



Nobel laureate Kailash Satyarthi joins in Bathukamma festivities at a function to mark Bharat Yatra in the city on Thursday

### Breakfast meeting at Assembly

Kailash Satyarthi was hosted for breakfast by Telangana Assembly speaker Madhusudana Chary and legislative council chairman Swamy Goud at the Assembly on Thursday. Deputy CMs Mahmood Ali and Kadiam Srihari, home minister Nayani Narasimha Reddy, assembly deputy speaker Padma Devender Reddy, TRS MP K Keshava Rao were among those who attended the meeting. TNN

# మిషన్ కాకతీయ భేష్

## రాష్ట్ర ప్రభుత్వానికి నోబెల్ విజేత సత్యార్థి ప్రశంసలు

### మిషన్ కాకతీయ డాక్యుమెంటరీ వీక్షణ.. అసెంబ్లీలో అతిథ్యమిచ్చిన ప్రభుత్వం

### కోటి మందితో ప్రతిజ్ఞ చేయించి సురక్షిత భారత్‌ను నిర్మిస్తాం: సత్యార్థి



గురువారం అసెంబ్లీ కమిటీ హాలులో నోబెల్ విజేత సత్యార్థిని సత్కరిస్తున్న స్పీకర్ మధుసూదనాచారి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 21:** భారత్ యాత్రలో భాగంగా తెలంగాణలో పర్యటిస్తున్న నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపిస్తూ ఇక్కడి ఎన్జీఓలు అద్భుతంగా పని చేస్తున్నాయని కొనియాడారు. నీటి వనరులను సంరక్షించేందుకు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పథకాన్ని ఆయన ప్రశంసించారు. ఇలాంటి పథకాలు దేశమంతటా అమలు చేయాలని ఆకాంక్షించారు. శాసనసభను సందర్శించిన కైలాష్ సత్యార్థి అసెంబ్లీ కమిటీహాల్‌లో 8 నిమిషాల నిడివిగల మిషన్ కాకతీయ డాక్యుమెంటరీని వీక్షించారు. అనంతరం స్పందిస్తూ మిషన్ కాకతీయను ప్రశంసిస్తూ ఇలాంటి పథకాలు దేశమంతటా ఉండాలని పేర్కొన్నారు. మూడేళ్లలో మిషన్ కాకతీయ కింద పునరుద్ధరించిన చెరువులు బాగా ఉన్నాయని కితాబిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఇక్కడి ఎన్జీఓలు అద్భుతంగా పనిచేస్తున్నాయని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి కొనియాడారు.బాలల హక్కుల పరిరక్షణ కోసం సత్యార్థి చేపట్టిన భారత్ యాత్ర హైదరాబాద్ చేరుకోవడంతో అసెంబ్లీ ఆవరణలో ఆయకు స్పీకర్ మధుసూదనాచారి, శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ స్వాగతం పలికి, అతిధ్యం ఇచ్చారు. డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, కడియం శ్రీహరి, మంత్రులు హరీష్‌రావు, కల్వకుంట్ల తారక రామారావు, నాయిని నర్సింహారెడ్డితో పాటు ఎంపీలు కె.కేశవరావు, వినోద్,కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మల్లారెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు

≫2

# మిషన్ కాకతీయ భేష్

తది తరులు సత్యార్థికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. కైలాష్ సత్యార్థిని శాలువ, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కోటీ మందితో ప్రతిజ్ఞ చేయించి సురక్షిత భారత్‌ను నిర్మిస్తామని కైలాష్ సత్యార్థి అన్నారు. సురక్ష భారతం కోసం అందరు కృషి చేయాలని ఆయన కోరారు. ఆ యాత్రలో ఎంతో మంది చిన్నారులను కలిశానని, వారి సమస్యలను తెలుసుకున్నామని చెప్పారు. స్కూల్‌లో ఎన్నో ఘటనలు, లైంగిక వేదింపులు జరుగుతున్నాయని, సమాజంలో ఇలాంటి ఘటనలు ఆగే వరకు తాను పోరాడుతూనే ఉంటానని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో సల్మా అనే చిన్నారిపై జరిగిన అకృత్యం తనను చాలా బాధ పెట్టిందని సత్యార్థి గుర్తు చేసుకున్నారు. 40 ఏళ్ల నుంచి చిన్నారుల అక్రమ రవాణాపై పోరాటం చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్న ఉద్దేశించి కొత్త రాష్ట్రం కొత్త ఆలోచనలతో ఏర్పడిందని, ఇక్కడ ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. తెలంగాణ యువత మొత్తం మహాసముద్రం అంత ఆశయంతో ముందుకువెళ్లి చైల్డ్ అండ్ విమెన్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజ్‌లను అరికట్టాలని కోరారు. మేక్ తెలంగాణ సేఫ్ తెలంగాణ అన్న నినాదంతో యువత ముందుకువెళ్లాలని అప్పుడే మేక్ ఇండియా సేఫ్ ఇండియా సాధ్యం అవుతుందని అన్నారు.

పిల్లల హక్కుల్ని పరిరక్షించుకోగలిగినప్పుడే దేశాన్ని రక్షించుకోగలుగుతామని సత్యార్థి అన్నారు. కులమతాలకు అతీతంగా పిల్లల్ని వారి హక్కుల్ని పరిరక్షించుకోడానికి ముందుకు రావాలని కోరారు. యాంటీ ట్రాఫికింగ్ బిల్‌ను చట్ట సభల్లో వెంటనే ఆమోదించి పిల్లలను కాపాడాలని కోరారు, యాంటీ ట్రాఫికింగ్ చట్టాలను మరింత కఠినతరం చేయాలన్నారు. పేద, మధ్య తరగతి, ఉన్నత కుటుంబాల పిల్లలు మానసికంగా కుంగిపోయి జీవిస్తున్నారని, పిల్లలను చూసుకోవాల్సిన కనీస బాధ్యత మరిచి తల్లిదండ్రులు జీవిస్తున్నారని ఎంపీ వినోద్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచి సమాజంపై పిల్లలకు అవగాహన కల్పించాలని వారిలో మానవత్వం పెంపొందించాలని సూచించారు. కైలాష్ సత్యార్థి యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎంపీ వినోద్ సంపూర్ణ మద్దతు తెలిపారు. కైలాష్ సత్యార్థిని ఆదర్శంగా తీసుకొని బాలల హక్కుల పరిరక్షణలో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు.